క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 8 మందికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2లక్షల 48వేల విలువ గల చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చెక్కులు అందజేశారు.

ఇంటి వద్దనే అడ్మిషన్లు



ఇంటర్ అడ్మిషన్లు చేయిస్తున్న అధ్యాపకులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం ఇంటింటికి వెళ్లి 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. లింగూడ, భీంనగర్, గొండ్‌గూడ, మిలింద్‌నగర్, కాలోనిలో ఇంటింటికీ వెళ్లి విద్యార్థులకు కావాల్సిన గ్రూప్‌లలో అడ్మిషన్లు చేయించారు. అధ్యాపకులు వెంకటేశ్, మధుకర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



హస్నాపూర్‌లో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో మోహన్ రెడ్డి

తాంసి: మండలంలోని హస్నాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం ఎంపీడీవో మోహన్ రెడ్డి పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా హస్నాపూర్ గ్రామానికి 67 ఇళ్లను మంజూరు చేసి పనులు ప్రారంభించారు. కాగా ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఎంపీడీవో గ్రామ లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతగా, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి లావణ్య రెడ్డి, గ్రామస్తులు నర్సింగ్, చందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాలలో ఏఐ క్యాంప్ ప్రారంభం

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏఐ(ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్) ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు వేసవిలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌ను మండల ఎంఈవో శ్యాంసుందర్ ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ మండలానికి ఒక్కోటి చొప్పున ఎంపిక చేయగా పిప్పల్‌కోటి పాఠశాలలో క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు గంపల ప్రభాకర్,ఉష్కం తిరుపతి, రవీందర్, విలాస్, శుభం ఉన్నారు.

సీఎస్‌ను కలిసిన గణేశ్ రెడ్డి



సీఎస్‌ను సన్మానిస్తున్న గోక గణేశ్ రెడ్డి

తలమడుగు: తెలంగాణ రాష్ట్ర నూతన సీఎస్ రామకృష్ణారావును గురువారం మాజీ జెడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి సన్మానించారు.

ఉపాధిశిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని స్వామి రామానందతీర్థ గ్రామీణ శిక్షణ సంస్థ, శిరిడి సాయి సొసైటీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. గురువారం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో దెబ్బడి అశోక్, శివన్న, పస్పుల రాజు, దశరథ్, దినేశ్, శబాన తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ అందజేత

బోథ్: మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ సాయినగర్ కాలనీకి చెందిన ఆదివాసీ యువకులకు గురువారం వాలీబాల్ కిట్‌ను అందజేశారు. జాదవ్ కృష్ణ, వేముల కిష్టయ్య, యువకులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు



ఆదిలాబాద్‌టౌన్: వేడుకల్లో టీఎస్ యూటీఎఫ్ నాయకులు



ఆదిలాబాద్‌టౌన్: నినాదాలు చేస్తున్న కవులు



ఆదిలాబాద్: నినాదాలు చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఎర్రజెండా రెపరెపలు

జిల్లాలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ కార్మిక సంఘాల కార్యాలయాల్లో కార్మిక నాయకులు జెండాలు ఆవిష్కరించారు. అంగన్‌వాడీ యూనియన్ వర్కర్లు, గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు వేడుకల్లో పాల్గొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని గెజిటెడ్ నం.1లో మేడే పురస్కరించుకొని కవి సమ్మేళనం నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు వచ్చినా ప్రపంచ మనుగడకు మూలం శ్రమశక్తి అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. భుక్తాపూర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఉట్నూర్ గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవం వేడుకల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ పాల్గొన్నారు.

-సాక్షి నెట్‌వర్క్



ఆదిలాబాద్: సీపీఎం నాయకులు..



ఆదిలాబాద్: ఆర్టీసీ డిపోలో మేడే వేడుకల్లో పాల్గొన్న నాయకులు



తాంసి: గోట్కూరిలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



నేరడిగొండ: కార్మికులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్: నినాదాలు చేస్తున్న నాయకులు



ఉట్నూర్‌రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న సుగుణ



ఉట్నూర్‌రూరల్: స్వీట్లు పంచిపెడుతున్న సీఐటీయూ నాయకులు



బోథ్: జెండా ఎగురవేస్తున్న భవన నిర్మాణ కార్మికులు



నార్నూర్: మండల కేంద్రంలో..



ఉట్నూర్‌రూరల్: గ్రామీణపేదల సంఘం ఆధ్వర్యంలో..

కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): సీసీఐ పునఃప్రారంభం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం సాత్నాల మండలం రాంపూర్‌లో మండల ఏర్పాటుపై అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేణుక సిమెంట్ పరిశ్రమ భూముల విషయంలో గతంలో హంగామా సృష్టించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఇప్పుడు రైతులకు ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను ఎమ్మెల్యే ఆలస్యంగా ప్రారంభిస్తూ ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. నాయకులు రమేశ్, మెట్టు ప్రహ్లాద్, రాజన్న, దేవన్న, భరత్, శ్రీరామ్, వసంత్, వెంకట్, ఆనంద్‌రావు, సతీశ్, తాహెర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదో తరగతి ఫలితాల్లో భోరజ్ మండలం గూడ గ్రామానికి చెందిన రైతు పి.అశోక్- వెంకటమ్మల కుమారుడు సుశాంత్ ఉత్తమ ఫలితాలు సాధించడంతో గురువారం డీఈవో కార్యాలయంలో విద్యార్థిని అభినందించారు. గూడ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివి 564 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. బంగారుగూడ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి చిల్కూరి రమ 578 మార్కులు సాధించడంపై అభినందించారు. డీసీఈబీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందుల గజేందర్, ఉపాధ్యాయులు రామారావు, సూర్యకుమార్, రమేశ్ పాల్గొన్నారు.



సుశాంత్‌ను అభినందిస్తున్న డీఈవో శ్రీనివాస్ రెడ్డి

మరమ్మతులకు నోచుకునేదెప్పుడో?

- గ్రావెల్ రోడ్డుపై బీటీ కరువు
- బీటీ రోడ్డుపై గుంతలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని మారుమూల గిరిజన గుండంలొద్దీ గ్రామానికి వెళ్లేందుకు 2019లో చించుఘాట్ ఎక్స్‌రోడ్డు నుంచి గుడిహత్నూర్ మండలం తోయగూడ వరకు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని చించుఘాట్ ఎక్స్‌రోడ్డు నుంచి గుడిహత్నూర్ మండలంలోని తోయగూడ వరకు సుమారు 7 కిలో మీటర్ల మేర రోడ్డుతో పాటు ఓ వంతెన నిర్మాణం చేపట్టారు. చించుఘాట్ ఎక్స్‌రోడ్డు నుంచి గుండంలొద్దీ వరకు సుమారు 3 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు, మిగితా 4 కిలోమీటర్లు గుడిహత్నూర్ మండలంలోని తోయగూడ వరకు బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఆ బీటీ రోడ్డుపై గుంతలు పడడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుంతలతో ఇబ్బందులు..

2019లో బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. అటవీ ప్రాంతంలోని బీటీ రోడ్డుపై గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రావెల్ వేసిన రోడ్డుపై బీటీ లేక వానాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు గిరిజనులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి గుంతలు పడ్డ బీటీరోడ్డు మరమ్మతులు చేయడంతో పాటు గ్రావెల్ రోడ్డుపై బీటీవేసి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



గుండంలొద్దీ గ్రామ శివారులో బీటీరోడ్డు దుస్థితి

ప్రతిపాదనలు పంపించాం..

గుండంలొద్దీ నుంచి తోయగూడ వరకు వేసిన బీటీరోడ్డు కాల పరిమితి కేవలం రెండేళ్లు మాత్రమే ఉంది. ఆ రోడ్డు నిర్మాణం చేపట్టి ఐదేళ్లు దాటింది. బీటీరోడ్డు మళ్లీ వేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతాం.

– సుధాకర్, ఏఈ, ఐటీడీఏ

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

ఆదిలాబాద్‌టౌన్: విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సెక్షన్ కార్యాలయాల్లో విద్యుత్ సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉట్నూర్‌రూరల్: జనగణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేశ్ రాథోడ్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం మండల కేంద్రంలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు జగన్, కొండేరి రమేశ గంగన్న, ధన్‌లాల్, బాలాజీ, లింగాగౌడ్, వెంకటేశ సతీశ్ తదితరులు ఉన్నారు.

గంజాయి సేవించిన నలుగురిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు కట్టపై నలుగురు గంజాయి సేవిస్తుండగా వన్‌టౌన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వారికి గంజాయి పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన తోరత్ ప్రీతం వద్ద 5 గ్రాముల గంజాయి లభించింది. గంజాయి సేవించిన వారిలో రవీంద్రనగర్‌కు చెందిన టాక్రే రోశన్, ఖానాపూర్ కాలనీకి చెందిన మంతెన సృజన్, అంబేద్కర్‌నగర్‌కు చెందిన సూర్యవంశీసాయిలపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

నీటి ఎద్దడి తీర్చేందుకు కృషి

ఆదిలాబాద్‌టౌన్: వేసవిలో నెలకొన్న నీటి ఎద్దడి తీర్చేందుకు కృషి చేస్తానని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో 20వేల లీటర్ల సామర్థ్యం గల ఉచిత మంచి నీటి ట్యాంకర్ సరఫరా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. భగవాన్‌రావు, కృష్ణయాదవ్, అనిల్, తిరుపతి, దేవన్న, సురేందర్ రెడ్డి, ఆశన్న, గంగారెడ్డి, సాగర్, దినేశ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నీటి ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న మౌనిష్ రెడ్డి

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పరామర్శ



లక్ష్మిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండలం బీర్సాయిపేట గ్రామానికి చెందిన ముడుగు లక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఎమ్మెల్యే తనవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు చంద్రయ్య తదితరులు ఉన్నారు. మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన సలాది అనిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఫౌండేషన్ తరపున రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. పట్టణ కేంద్రంలోని మోమిన్‌పుర కాలనీకి చెందిన సయ్యద్ అలీం ప్రమాదవశాత్తు ఆటోలో నుంచి పడి తీవ్రంగా గాయపడగా ఫౌండేషన్ తరపున రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

నార్నూర్: నిజాయితీగా కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నార్నూర్ మండలంలోని ఖంపూర్‌కు చెందిన జాదవ్ చంద్రశేఖర్‌కు ఇటీవల దళితరత్న అవార్డు రావడంతో ఆయనను గురువారం శాలువాతో సత్కరించారు.

వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ముడుపు మౌనిష్ రెడ్డి



పాల్గొన్న విద్యార్థులు

తలమడుగు: వేసవికాలంలో గ్రామాల్లో నిర్వహించే క్రీడా శిక్షణ శిబిరాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను మండల అధికారితో కలిసి ప్రారంభించారు. బలూరి గోవర్ధన్ రెడ్డి, హెచ్ఎం ప్రత్యూష, ఉపాధ్యాయులు భూమన్న, గ్రామ పెద్దలు కేదారేశ్వర్ రెడ్డి, ప్రతాప్, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

ఆదిలాబాద్‌రూరల్: విద్యుత్ భద్రతా వారోత్సవాలు మే 1 నుంచి ప్రారంభం కానున్నట్లు మావల మండల విద్యుత్ శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి గురువారం తెలిపారు. ప్రతీరోజు ఏదో ఒక చోట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగించే సమయంలో గృహాలకు, వ్యవసాయ బావుల వద్ద నాణ్యమైన పరికరాలు వాడడం, ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.